# మరువకు సుమీ తేట తెలుగు

**-తాటికోల పద్మావతి**

అదొక మారుమూల పల్లెటూరు. బస్సు దిగి కిలో మీటరు దూరం కాలినడకన వెళ్ళాలి. ఆరోజు ఉపాధ్యాయ దినోత్సవం. పాఠశాలలన్నీ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కళకళలాడుతున్నాయి. పదేళ్ళ తరువాత ఆ ఊరిలోకి అడుగుపెట్టాడు జానకిరాం. ఆ ప్రాథమిక పాఠశాల అప్పటికీ ఇప్పటికీ అలాగే ఉంది. కాకపోతే కాస్త గోడలకి సున్నం వేయించారు. పాఠశాలకు అటు ఇటు కొంచెం దూరంలో కొన్ని ఇళ్ళున్నాయి. స్కూలు ముందు షామియానా వేశారు. కుర్చీల్లో వచ్చి పెద్దలంతా కూర్చుని ఉన్నారు. ఒక పక్కగా విద్యార్థులు ఒదిగి కూర్చున్నారు. ఎదురుగా స్టేజీమీద డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పదేళ్ళనాటి హెడ్‌మాస్టరుగారు ఆంజనేయులు గారు ఖద్దరు పంచె కట్టుకుని, కండువా భుజాన వేసుకుని కళ్లజోడు పెట్టుకుని కుర్చీలో కూర్చుని ఉన్నారు. మిగతా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కూడ అక్కడే ఉన్నారు.

తెల్లటి లాల్చీ పైజమాలో ఆరడుగుల ఎత్తుగా ఉన్న జానకిరాం భుజాన సంచీ తగిలించుకొని అక్కడికి అడుగుపెట్టాడు. ఆంజనేయులు మాస్టారు గారి దగ్గరకెళ్ళి విధేయతగా, వినయంగా వంగి రెండు పాదాలు తాకి కళ్ళకద్దుకున్నాడు.

ఎవరో కొత్త వ్యక్తిని చూసినట్లు చూశారు ఆంజనేయులు మాస్టారు. 'కళ్ళజోడు సవరించుకుంటూ, మీరు...' అంటూ ఆగిపోయారు.

నేను మాస్టారూ! నన్ను గుర్తుపట్టలేదా? జానకిరామ్‌ని. పదేళ్ళ క్రితం ఇక్కడే ఈ ఊర్లోనే చదువుకున్నాను. మీరు నేర్పిన ఆ అక్షరాలే నన్ను ఈనాడు ఇంతటివాడిని చేశాయి.

సుబ్బరామయ్యగారి మేనల్లుడు జానకిరామ్‌వి నువ్వేనా. ఇన్నేళ్ళకి ఈ ఊరుని, ఈ స్కూల్‌ని, ఈ మాస్టార్‌ని ఇంకా గుర్తుపెట్టుకుని వచ్చావంటే చాలా సంతోషంగా ఉంది. ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులు చదువుకొని వెళ్ళిపోతుంటారు. పాతవారు వెళ్ళిపోతే కొత్తవారు వచ్చి చేరుతుంటారు. నేను రిటైరైపోయినా ఇంకా ఈ విద్యార్థులతో నా సంబంధం తీరిపోలేదు. ఈరోజు ప్రత్యేకంగా నన్ను ఆహ్వానించారు. ఒక్క నిమిషం అంటూ లేచి నిలబడి ఇతని పేరు జానకిరాం. పూర్వ విద్యార్థి. చాలా మంచివాడు. చదువు, ఆటలు అన్నిట్లో ఫస్టే. తల్లిదండ్రులు అతని చిన్నప్పుడే పోయారు. ఈ ఊర్లోనే మేనమామ దగ్గర ఉండి మన పాఠశాలలోనే చదువుకొన్నాడు. ఈరోజు ఇలా మీ అందరికీ పరిచయం చేయడం చెప్పుకోదగిన

## గ్రంథాలయం

అదిగదిగో గ్రంథాలయం
మల్లదిగో గ్రంథాలయం
పల్లెలోన విలసిల్లిన
ఎఱ్ఱని మందారం
  చందమామలెన్నొ జూపు
  బాలమిత్రుల నిలుపు
  ఆటవిడుపులెన్నొ తెలుపు
  చక్కనైన ఇలవేల్పు
ఆర్యభట్టు మొదలుకొని
అబ్దుల్‌కలాముదాక
చేసినట్టి వింతలెన్నొ
చెంతనుండి చూపించును
  రాజరాజు ప్రీతినెల్ల
  రాయలఘనకీర్తినెల్ల
  అలవోకగనందించును
  ఆదరించి ముందుంచును.
నన్నయను మొదలుకొని
నారాయణరెడ్డి దాక
గల కవితల జూపించును
మనసు నెంతొ మురిపించును
  భూగోళమునంత జూపు
  సముద్రాల ముందుంచు
  ఆకాశములో తిప్పు
  అవనినంత తెలియజెప్పు
మౌనంగా తానుంటు / వెలుగులెన్నో పంచిపెట్టి
విజ్ఞానమునందజేయు /విశ్వమందు ముందుజేయు

**-సి. శ్రీ.**

## ఎందరెందరో!

మొలకెత్తని బీజాలెన్నో / వికసించకుండా
రాలిన కుసుమాలెన్నో / వ్యాపించకుండానే
ఇగిరిన గంధాలెన్నో
అభివ్యక్తి కందక / ఆవిరైపోయిన భావాలెన్నో
క్షయమైన అక్షరాలెన్నో/ఆచరించని ఆశయాలెన్నో
ప్రచారం పొందని / సిద్ధాంత పాఠాలెన్నో
ప్రకటితం కాని బాధలెన్నో
కళ్ళలోనే ఇంకిన కన్నీళ్ళెన్నో
మంట కలిసిన మర్మమెంతో
సిత పటాన్నెక్కకుండా / అదృశ్యమైన చిత్రాలెన్నో
వేదికలెక్కకుండా / ఘనీభవించిన స్వరాలెన్నో
విశ్వానికందకుండానే / స్మశానం చేరిన
జ్ఞానమెంతో!!
ఎందరో మహానుభావులు
మరుగున / ఎందరెందరో!!

## ఉనికి

అందర్నీ అయస్కాంతరించడానికి
ఇంటర్వ్యూల్లో సినీ తారల్లాగా
తన సన్నని కాంతి కురుల్ని
విరబోసుకుంటుంది జ్యోతి
సరిగా నిలబడలేని నీరు
తీపి ఉప్పు బురద మురికి
భేదాలన్నీ మరచి సంఘటితమై
ప్రళయాన్ని సృష్టిస్తుంది
అనిలానలాలు / అణకువ ప్రదర్శిస్తూనే
ఝంఝా మారుత / జాజ్వల్యమానాగ్నులౌతాయి
మొలకెత్తడానికి /మోమోటమేమీ లేకుండా
ఎంత దూరమైనా / గెంతుతుంది బీజం
ఈడు వచ్చిన కుసుమం
రంగులీనే దళ చేలంతోనో
గంధించే పరిమళంతోనో
తన నెలవుని తెలుపుతుంది
పెంకు పగలగొట్టుకుని / వచ్చే పక్షికూనలా
మస్తిష్క కుడ్యాన్ని ఛేదించుకొని
కాగితం మీద వాలుతుంది కవిత
తన ఉనికిని చాటుకోవాలనీ/ప్రతిభను ప్రదర్శించాలనీ
తపన చెందని వాళ్ళెవరు?!

-ఉద్దంటి రామమోహనరావు

విశేషం. నేటి విద్యార్థులంతా ఏదో ఒకనాడు పెరిగి పెద్దవాళ్ళయ్యాక చదువు నేర్పిన గురువుల్ని మరచిపోకుండా ఎక్కడ ఉన్నా వచ్చి చూసి పలుకరించి పోతున్నారంటే అది మీరు నేర్చుకున్న సంస్కృతి, సంప్రదాయానిది. ఇప్పుడు జానకిరావ్ తన అనుభవాలను వివరిస్తాడని చెప్పారు. మిగతా పెద్దలంతా మీ అమెరికా అనుభవాలను వివరించి, మీరింతటి వాళ్ళయినందుకు కారణాలేమిటో విద్యార్థులకు చెప్పమని కోరారు.

జానకిరామ్ ముందుగా టీచర్స్ డే గురించి చెప్పాడు. "నేను అమెరికా పై చదువుల కోసం వెళ్ళాను. అక్కడ కూడా మన తెలుగువాళ్ళు చాలామంది ఉన్నారు. తెలుగులోనే మాట్లాడుకునేవాళ్ళం. సెలవు రోజుల్లో తెలుగు వారంతా ఒకచోట చేరి తెలుగు పత్రికలు చదవడం, కథలు రాయడం, తెలుగు వంటలు నేర్చుకోవడం చేసేవారు. అక్కడ పుట్టిపెరిగిన కొంతమందికి ఆదివారాల్లో తెలుగు నేర్పేవాడిని. మన పండగలకు వాళ్ళను ఆహ్వానిస్తూ చూసి చాలా ఆశ్చర్యపోయేవారు. నేను చదువుకొనే రోజుల్లో ఆంజనేయులు మాస్టారు నాచేత సుమతీ శతకంలోని పద్యాలన్నీ కంఠస్థం చేయించారు. వాటిని ఈనాటికీ మర్చిపోలేదు.

నేను ఇక్కడికి తిరిగి రావడానికి కూడా కారణముంది. తెలుగు భాషాభివృద్ధికి కృషిచేయాలనేది నా సంకల్పం. 'ఏ దేశమేగినా ఎందు కాలిడినా మరువకురా నీ తెలుగు భాషను.' ఆ భాషలోని కమ్మదనాన్ని అమ్మదనంలా ఆస్వాదించు. తెలుగు రాయడం, చదవడం ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలి. పల్లెల నుంచీ పట్నాల దాకా కాన్వెంటు సంస్కృతి పెరిగిపోయింది. కేజీ నుంచి పీజీ వరకు ఆంగ్లంలోనే! పాలుగారే పసిమొగ్గలపై మోయలేని పుస్తకాల భారం. వారికి అమ్మా, నాన్నాలలో ఆత్మీయత తెలియదు. మమ్మీ, డాడీలకే అలవాటుపడుతున్నారు. అత్త, మామలను మరచి ఆంటీ, అంకుల్‌తో సరిపెడుతున్నారు. అత్త, మామలలోని ఎంత ఆదరం ఉంది. అమ్మా అని పిలిస్తే తల్లి కరిగిపోతుంది. నాన్న పిలుపులో ఆప్యాయత, అనురాగం ఇమిడి ఉంటాయి. 'హలో ఫ్రెండ్, హౌ ఆర్ యూ' అనేదానికన్నా 'మిత్రమా! కుశలమా' అంటే బాగుంటుంది. ఇప్పటినుంచయినా తెలుగు భాషకు ప్రాముఖ్యాన్ని ఇవ్వండి. తెలుగులోనే మాట్లాడండి. తెలుగులోనే రాయండి. తెలుగులోనే సంతకం

చేయండి" అంటూ ప్రసంగాన్ని ముగించాడు. "ఈ పల్లెల్లోనే పదిమందికి భాష నేర్పుతూ నాకు చైతనైన సాయం చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ సందర్భంగా మా గురువు ఆంజనేయులు మాస్టారిని సన్మానించుకోవడం నా అదృష్టం భావిస్తున్నాను. మన మన పాఠశాలకు కావలసిన సదుపాయాల కోసం రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అంద జేయాలనుకొంటున్నాను" అని చెప్పాడు.

అక్కడి వాతావరణమంతా చప్పట్లతో మారుమోగి పోయింది. జానకిరాం వితరణను అక్కడికొచ్చిన పెద్దలంతా అభినందించారు.

○ ○ ○

ఆంజనేయులు మాస్టారితో పాటు ఇంటికి వెళ్ళాడు జానకిరాం. ఆయన భార్య సుందరమ్మ చాలా సంతోషించింది. మాస్టారి పిల్లల వివరాలు అడిగాడు జానకిరామ్.

"ఏమి చెప్పమంటావు బాబు. మగపిల్లలు కదా! వాళ్ళని బాగా చదివించి వృద్ధిలోకి తీసుకురావాలని ఆరాటపడ్డాం. స్థలాలు, పొలాలు అమ్మి చదివించాం. ఒకరు లండన్‌లో, మరొకరు ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. ఈ వయసులో మేము పిల్లలున్న అనాథల్లా మిగిలిపోయాం. ఎప్పుడో సెలవల్లో వస్తారు. వాళ్ళ పిల్లలకి తెలుగు రాదు. ఆత్మీయంగా దగ్గరకు తీసు కుందామంటే భాషా సమస్య. వాళ్ళ అలవాట్లూ వేరు. ఏమిటో ఈ కాలం పిల్లలు, అంతా ఎవరి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు ప్రవర్తిస్తున్నారు. ఆ దేశం వదిలిపెట్టి రమ్మంటే వాళ్ళు రారు. మేము ఇక్కడ అవస్థలు పడుతున్నాం" అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది సుందరమ్మ.

'మీరు మాత్రం ఏమి చేస్తారులెండి. మీ పిల్లలకు మీరు నేర్పారు. వాళ్ళ పిల్లలకు వాళ్ళు నేర్పుకోవడం సహజం. పరాయి భాషను కించపరచకూడదు. అలాగే మన మాతృభాషను మరిచిపోకూడదు. నేను పెళ్ళంటూ చేసుకుంటే తెలుగింటి అమ్మాయినే చేసుకుంటాను. నా పిల్లలకు తెలుగే నేర్పిస్తాను. మన మాతృభాష గురించి వాళ్ళకి తెలియజేస్తాను" అన్నాడు జానకిరాం.

"నీలాంటి మంచి కొడుకును కనాలంటే తల్లిదండ్రులు ఎంతో పుణ్యం చేసుకోవాలి" అంది సుందరమ్మ.

సాయంత్రం కాగానే వస్తాను మాస్టారంటూ సెలవు తీసుకున్నాడు జానకిరామ్. ■

## కళలు

బహుకాలం బహు చక్కగా బ్రతకాలనే
ప్రాణప్రదమైన ఆశను పెంపుజేస్తూ
బ్రతుకునిస్తూ ప్రతిభనిస్తూ బ్రతుకుతుంది కళ
నియమాలను నేర్పుతూ నిజాయితీకి బాటలువేస్తూ
నిరంతరం సజీవంగా నిలుస్తుంది కళ
మనిషి మనస్సులో ఉత్తమ గుణాలను నింపివేస్తూ
భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది కళ
కళాకారులు నూతన కళలు సృష్టించి
కళాభిమానులకు ప్రమోదాన్ని ప్రయోజనాన్ని అందిస్తారు
కళలు అనంతం అంటారు కళా రహస్యాలు తెలిసినవాళ్లు
అవి అనంత వైవిధ్యాలతో వర్ధిల్లుతుంటాయి
సృజనకారుల శక్తిని బట్టి తృష్ణను బట్టి
కళలు నిరంతరం అభివృద్ధి చెందుతూ
కళాబిమానులకు నూతన తేజస్సును అందిస్తుంటాయి
కళ భౌతిక రూపములో బొమ్మలుగా రూపాంతరం చెంది
మనషి మనస్సుకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని అందిస్తుంది
కళ గీతతో ప్రారంభమై చిత్రమైన చిత్రాలుగా విస్తరిస్తుంది
కనుదోయికి హాయిని కలిగిస్తుంది
కళ ధ్వని రూపములో పసందైన పాటలై
వీనులకు విందు కలిగిస్తుంది
కళ అక్షరాల రూపములో కథలుగా కవితలుగా అవతరించి
చదువరులకు ప్రమోదాన్ని ప్రయోజనాన్ని కలిగిస్తుంది
కళ వివిధ భంగిమలలో విన్యాసాలు చేస్తూ
నాట్య కళగా అవతరించి నయనానందం కలిగిస్తుంది
కళలు అనంతరంగా అవతరిస్తూనే ఉంటాయి
అవి అందించే ఆనందం విజ్ఞానం వినోదం అనంతం
కళలు సమాజంలో సమత మమతలు పెంచగలిగితే
మానవత్వాన్ని సజీవంగా నిలుపగలిగితే
అదే కళల వలన కలిగే నిజమైన ప్రయోజనం.

## ప్రయోజనం

బొగ్గులా / నిస్ప్రాణంగా
నిరుపయోగంగా / చాలానాళ్లు
బ్రతకడం కన్నా-
నిప్పులా ప్రకాశిస్తూ
శక్తిని ప్రగతికి
వినియోగిస్తూ / ప్రయోజనాన్ని సాధిస్తూ
కొన్నాళ్లు బ్రతికినా చాలు

-రేగులపాటి కిషన్‌రావు